### జీవన్‌దాన్‌కు జాతీయ అవార్డులు

జీవన్‌దాన్‌లో గతేడాది అత్యధికంగా అవయవదానం, అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించిన తెలంగాణకు ఉత్తమ రాష్ట్ర అవార్డు లభించింది. దీంతో పాటు అవయవ దాన రంగంలో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు జీవన్‌దాన్ కార్యక్రమ నిర్వాహకురాలు డాక్టర్ స్వర్ణలతకు 'ఉమెన్ పయనీర్ ఇన్ ది ఫీల్డ్ ఆఫ్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్' అవార్డు దక్కింది. ఈ అవార్డులను ఆగస్టు 3న ఢిల్లీలో అందజేశారు.

# 'హైదరాబాద్ రాజ్యంలో పోలీసుల దౌర్జన్యాలు' పుస్తకాన్ని రచించినది?

## తెలంగాణ ఉద్యమం-రాష్ట్ర ఆవిర్భావం

## టీజీపీఎస్సీ గ్రూప్-2 ప్రత్యేకం



1. **స్టేట్‌మెంట్స్**
ఎ. హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలించిన చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ అసఫ్ జాహీ వంశంలో ఏడో రాజుగా 1911 నుంచి 1948 వరకు కొనసాగాడు
బి. నిజాం ఉల్ ముల్క్ అసఫ్ జా హైదరాబాద్ రాజ్యాన్ని 1724లో స్థాపించాడు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

2. **నిజాం రాజులను వారి పరిపాలన కాలం ఆధారంగా వరుసక్రమాన్ని గుర్తించండి?**
1) నిజాం ఉల్ ముల్క్, నిజాం అలీఖాన్, సికిందర్ జా, నాసిరుద్దౌలా, అఫ్జలుద్దౌలా, మీర్ మహబూబ్ అలీఖాన్, మీర్ ఉస్మాన్ అలీఖాన్
2) నిజాం ఉల్ ముల్క్, నిజాం అలీఖాన్, నాసిరుద్దౌలా, మీర్ మహబూబ్ అలీఖాన్, అఫ్జలుద్దౌలా, మీర్ ఉస్మాన్ అలీఖాన్, సికిందర్ జా
3) నిజాం ఉల్ ముల్క్, నిజాం అలీఖాన్, మీర్ మహబూబ్ అలీఖాన్, అఫ్జలుద్దౌలా, నాసిరుద్దౌలా, సికిందర్ జా, మీర్ ఉస్మాన్ అలీఖాన్
4) నిజాం ఉల్ ముల్క్, నిజాం అలీఖాన్, నాసిరుద్దౌలా, సికాందర్ జా, అఫ్జలుద్దౌలా, మీర్ మహబూబ్ అలీఖాన్, మీర్ ఉస్మాన్ అలీఖాన్

3. **హైదరాబాద్ సంస్థానంలో రాచరిక విధానం ఎప్పటి వరకు కొనసాగింది?**
1) 1853 2) 1854
3) 1855 4) 1856

4. **సాలార్‌జంగ్ ప్రవేశ పెట్టిన పరిపాలన సంస్కరణల్లో భాగంగా దివానీ ప్రాంతాన్ని జిల్లాలుగా విభజించాడు. ప్రతి జిల్లాకు ఒక అధికారిని నియమించాడు. జిల్లా అధికారి పేరు?**
1) జిల్లా కలెక్టర్ 2) అవ్వల్ తాలూక్‌దార్
3) తహసీల్దార్ 4) సోయం తాలూక్‌దార్

5. **నిజాం కాలంలో గ్రామ పరిపాలన వ్యవస్థకు సంబంధించి సరైనది?**
ఎ. నీరి- చెరువుల నిర్వహణ
బి. తలారి- గ్రామ కాపలాదారు
సి. పట్వారి- భూమిశిస్తు, ఆదాయ, వ్యయాల సమీక్ష
1) ఎ, బి 2) ఎ, సి
3) బి, సి 4) ఎ, బి, సి

6. **నిజాం కాలేజీని ఏర్పాటు చేసిన సంవత్సరం?**
1) 1876 2) 1876
3) 1877 4) 1878

7. **హైదరాబాద్ సంస్థానంలో కీలకమైన సంస్కరణలు చేపట్టిన సాలార్‌జంగ్ 56 సంవత్సరాల వయసులో ఏ కారణం వల్ల మరణించాడు?**
1) రైలు ప్రమాదం 2) కలరా
3) గుండెపోటు
4) దారిదోపిడీ దొంగలు హత్య చేయడం

8. **కింది వాటిలో సరైనది?**
ఎ. బహమనీ సుల్తానుల కాలంలో ఇరాన్, ఇరాక్, టర్కీ మొదలైన దేశాల నుంచి వచ్చి దక్కన్ ప్రాంతంలో స్థిరపడి ముల్కీలుగా గుర్తింపు పొందారు
బి. ఔరంగాబాద్ రాజధానిగా ఏర్పడిన అసఫ్‌జాహీ కాలంలో ముల్కీ, నాన్ ముల్కీ సమస్య తీవ్రరూపం దాల్చింది
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

9. **సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) 1880లో ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ పార్సీ భాష స్థానంలో ఉర్దూను అధికార భాషగా ప్రవేశ పెట్టాడు
2) ఆరో నిజాం బ్రిటిష్ వారి ప్రోద్బలంతో హైదరాబాద్ సంస్థానంలో ఇంగ్లిష్ భాషను తప్పనిసరి భాషగా ప్రవేశ పెట్టడంతో ఉద్యోగ నియామకాల్లో ముల్కీలకు అవకాశాలు లేకుండా పోయాయి
3) ముల్కీ పత్రం ఆధారంగా 1886లో ఉద్యోగుల సాధారణ జాబితా రూపొందించబడింది
4) ఉద్యోగుల సాధారణ జాబితా ప్రకారం హైదరాబాద్ సంస్థానంలో నాన్ ముల్కీ ఉద్యోగులు 52 శాతం ఉన్నారు

10. **నిజాం మహబూబ్ అలీఖాన్ 1888లో ప్రవేశ పెట్టిన గెజిట్‌లో పేర్కొనని అంశం?**
1) నిజాం రాజ్యంలో కనీసం 10 సంవత్సరాలు స్థిర నివాసం ఉన్న వారిని ముల్కీలుగా గుర్తిస్తారు
2) నిజాం రాజ్యంలోని ఉద్యోగాలన్నీ అర్హతల మేరకు ముల్కీలకే ఇవ్వడం జరుగుతుంది
3) ప్రధాన మంత్రి ప్రత్యేక అనుమతితో నాన్ ముల్కీలు కూడా ఉద్యోగాలు పొందవచ్చు
4) నాన్ ముల్కీలు ఉన్నత విద్యను, సాంకేతిక విద్యను కలిగి ఉంటే ఉద్యోగాలు పొందవచ్చు

11. **స్టేట్‌మెంట్స్**
ఎ. రెండో సాలార్‌జంగ్ 1894లో ఉద్యోగుల సాధారణ జాబితాను రూపొందించాడు
బి. ఉద్యోగుల సాధారణ జాబితా 1894 ప్రకారం నిజాం రాజ్యంలోని గెజిటెడ్ ఉద్యోగుల్లో నాన్ ముల్కీలు 67 శాతం వరకు ఉన్నారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

12. **ముల్కీ, నాన్ ముల్కీల మధ్య సంఘర్షణలు తలెత్తిన నేపథ్యంలో 1901లో ప్రధానిగా నియమితులైన ముల్కీ?**
1) మహరాజ కిషన్ సింగ్
2) మహరాజ కిషన్ పెర్షాద్
3) మహరాజ రామ్ కిషన్
4) మహరాజ సజ్జన్ పెర్షాద్

13. **ఉస్మాన్ అలీఖాన్ ఫర్మానా 1919 ప్రకారం హైదరాబాద్ సంస్థానంలో ఎన్ని సంవత్సరాల పాటు ఉద్యోగాలు చేసిన పిల్లలు ముల్కీలుగా గుర్తించబడతారు?**
1) 10 2) 12 3) 15 4) 18

14. **ఉస్మాన్ అలీఖాన్ ఫర్మానా 1933లో ప్రధాన అంశం?**
1) విద్యావంతులైన ముల్కీలతోనే ఉద్యోగాలను భర్తీ చేయడం
2) ప్రధాన మంత్రి మాత్రమే ముల్కీ ధ్రువపత్రాన్ని జారీచేసే అధికారాన్ని కలిగి ఉండటం
3) ముల్కీల రక్షణకు ప్రత్యేక బోర్డును, సలహా మండలిని ఏర్పాటు చేయడం
4) నాన్ ముల్కీలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన, కనీస రక్షణకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు

15. **సంస్థలు, సంవత్సరాలను జతపర్చండి?**

| | |
|---|---|
| ఎ. అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ | 1. 1918 |
| బి. ఉస్మానియా విశ్వవిద్యాలయం | 2. 1872 |
| సి. చాదర్‌ఘాట్ స్కూల్ | 3. 1870 |
| డి. సిటీ స్కూల్ | 4. 1857 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-4, బి-1, సి-2, డి-3
4) ఎ-3, బి-2, సి-1, డి-4

16. **స్టేట్‌మెంట్స్**
ఎ. హైదరాబాద్ స్టేట్ రీఫామ్స్ అనే సంస్థను 1921లో ఏర్పాటు చేశారు
బి. జగన్‌మిత్ర మండలికి అనుబంధంగా 1910లో భాగ్యరెడ్డి వర్మ ధర్మ ప్రచారిణీ సభను ప్రారంభించారు
సి. సామాజిక దురాచారాలపై దళితుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో 1915లో సంఘ సంస్కార నాటక మండలిని అరిగె రామస్వామి స్థాపించాడు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ తప్పు, బి, సి సరైనవి
3) ఎ, బి సరైనవి, సి తప్పు
4) ఎ, బి తప్పు, సి సరైనది

17. **నిజాం రాష్ట్రాంధ్ర మహాసభ ఏర్పాటుకు కారణమైన మహాసభ?**
1) నిజాం రాష్ట్ర సంఘ సంస్కార మహాసభ
2) నిజాం రాష్ట్ర జనసభ
3) నిజాం రాష్ట్ర ప్రేరణ సభ
4) హైదరాబాద్ స్టేట్ నిజాం రాష్ట్ర ప్రజల సభ

18. **స్టేట్‌మెంట్స్**
ఎ. 11వ నిజామాంధ్ర మహాసభ (1944) కమ్యూనిస్ట్ మహాసభగా గుర్తింపు పొందింది
బి. 14వ, చివరి నిజామాంధ్ర మహాసభ 1947లో భువనగిరిలో జరిగింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ తప్పు, బి సరైనది
2) ఎ సరైనది, బి తప్పు
3) ఎ, బి తప్పు
4) ఎ, బి సరైనవి

19. **ముల్కీ హక్కులను కాపాడటానికి, పౌరసత్వపు హక్కులను పొందడానికి అవసరమైన రాజకీయ సంస్కరణల లక్ష్యంగా ఏర్పాటైన సంస్థ?**
1) నిజాం ముల్కీ లీగ్
2) నిజాం రియాసత్ లీగ్
3) నిజాం సబ్జెక్ట్ లీగ్
4) నిజాం మహాపరిషత్ లీగ్

20. **ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 1938లో వందేమాతర ఉద్యమం ప్రారంభం కావడానికి నేపథ్యం?**
1) వాక్ స్వాతంత్ర్యాన్ని నియంత్రించే గస్తీ నిషాన్ తిర్పన్ (జీవో నంబర్ 53) 1937లో అమల్లోకి రావడం
2) జీవించే హక్కుకు ఆటంకం కలిగించే గస్తీ నిషాన్ దర్పన్ (జీవో నంబర్ 58) 1936లో అమల్లోకి రావడం
3) విద్యార్థులు ర్యాలీల్లో పాల్గొనకుండా నియంత్రించే జీవో నంబర్ 58ను 1937 నుంచి అమలు చేయడం
4) హిందూ మతస్థులపై ఆంక్షలు విధించే విధంగా రజాకార్ వ్యవస్థ నిజాంపై ఒత్తిడి తేవడం. తదనుగుణంగా నిజాం హిందువులపై కఠినమైన ఆంక్షలను విధించడం

21. **అఖిల భారత హరిజన సేవా సంఘాన్ని 1932లో ఎవరు స్థాపించారు?**
1) భాగ్యరెడ్డి వర్మ
2) అరిగె రామస్వామి
3) మహాత్మాగాంధీ
4) వామన్ నాయక్

22. **స్టేట్‌మెంట్స్**
ఎ. భారత ప్రభుత్వానికి, నిజాం ప్రభుత్వానికి యథాతథ ఒప్పంద కాలం 1947, నవంబర్ 29 నుంచి 1948 నవంబర్ 29 వరకు
బి. ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పార్టీని 1937లో స్థాపించారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు
4) ఎ, బి సరైనవి

23. **ఇమ్రోజ్ పత్రికలో రజాకార్ల దమనకాండను విమర్శించినందుకు కాశీం రజ్వీ అనుచరుల ద్వారా హత్యకు గురైన జర్నలిస్ట్?**
1) మఖ్దూం మొహియుద్దీన్
2) షోయబుల్లాఖాన్
3) బహదూర్ జంగ్
4) మహ్మద్ ఖమ్రుద్దీన్

24. **ఆపరేషన్ పోలో విజయవంతం కావడంతో 1948, సెప్టెంబర్ 18న అసఫియా పతాకాన్ని అవనతం చేసిన తమ లొంగుబాటును అంగీకరించిన హైదరాబాద్ సంస్థానం సైన్యాధిపతి?**
1) లాయక్ అలీ 2) ఈఎల్ ఎడ్రూస్
3) కాశీం రజ్వీ 4) మహ్మద్ ఖాసీం

25. **స్టేట్‌మెంట్స్**
ఎ. 1919లో నాటి నిజాం ప్రభుత్వం రూపొందించిన ముల్కీ నిబంధనలకు (1354 ఫసలీ) విరుద్ధంగా 1952లో బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వం నియామకాలను చేపట్టడానికి వ్యతిరేకంగా నాన్ ముల్కీ గో బ్యాక్, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, గోంగూర పచ్చడి గో బ్యాక్ నినాదాలతో హైదరాబాద్‌లో నాన్ ముల్కీ ఉద్యమం మొదలయ్యింది
బి. సిటీ కాలేజీ సంఘటనపై సమగ్ర విచారణ జరిపేందుకు జస్టిస్ నర్సింహారెడ్డి కమిటీని ఏర్పాటు చేశారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు
4) ఎ, బి సరైనవి

26. **1953లో ఏర్పాటు చేసిన రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ కమిషన్ తన నివేదికను ఎప్పుడు సమర్పించింది?**
1) 1955, సెప్టెంబర్ 30
2) 1954, సెప్టెంబర్ 30
3) 1955, అక్టోబర్ 1
4) 1954, డిసెంబర్ 1

27. **హైదరాబాద్ పాలన వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థను పునర్‌వ్యవస్థీకరించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 1950లో ఏర్పాటు చేసిన కమిటీ?**
1) ఏడీ గోర్వాల కమిటీ
2) డీఎస్ చౌదరీ కమిటీ
3) ఎండీ ఫజల్ అహ్మద్ కమిటీ
4) జస్టిస్ ఏఎస్ రెడ్డి కమిటీ

28. **ఆచార్య వినోబా భావే రెండో పాదయాత్రను 1955లో తెలంగాణలో ఎక్కడి నుంచి ప్రారంభించాడు?**
1) వరంగల్ జిల్లా నర్సంపేట
2) ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం
3) నల్లగొండ జిల్లా భువనగిరి
4) కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి

29. **తెలంగాణ సాయుధ పోరాటం నేపథ్యంలో 'హైదరాబాద్ రాజ్యంలో పోలీసుల దౌర్జన్యాలు' అనే పుస్తకాన్ని రచించినది?**
1) పుచ్చలపల్లి సుందరయ్య
2) రావి నారాయణ రెడ్డి
3) దేవులపల్లి వెంకటేశ్వర రావు
4) బద్దం ఎల్లారెడ్డి

30. **హైదరాబాద్ శాసనసభకు మొదటిసారి ఎన్నికలు జరిగిన సంవత్సరం?**
1) 1950 2) 1951
3) 1952 4) 1953

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-1, | 3-1, | 4-2, |
| 5-4, | 6-4, | 7-2, | 8-2, |
| 9-4, | 10-4, | 11-2, | 12-2, |
| 13-3, | 14-1, | 15-3, | 16-3, |
| 17-1, | 18-2, | 19-3, | 20-1, |
| 21-3, | 22-4, | 23-2, | 24-2, |
| 25-3, | 26-1, | 27-1, | 28-2, |
| 29-3, | 30-3. | | |

**నూతనకంటి వెంకట్**
పోటీపరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
తెలంగాణ గ్రూప్-1
అధికారుల సంఘం
9849186827

